- వర్డ్‌ప్యాడ్‌ను తొలగించనున్న మైక్రోసాఫ్ట్
- షూటర్ ఇషాసింగ్‌కు ఒలింపిక్స్ బెర్త్
- 1500 మందిని తొలగించిన ఫ్లిప్‌కార్ట్
- కర్ణాటక వర్సిటీల్లో 10శాతం ఫీజుల పెంపు
- టైమ్‌స్కేర్‌లో రామమందిర ప్రారంభం లైవ్

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




దక్షిణాదికి నిధులు పెరగాలి

కేంద్రం ఎక్కువ వాటా కేటాయించాలి

మాజీ సీఈఏ అరవింద్ సుబ్రహ్మణ్యన్ › 9


మంగళవారం TUESDAY 9.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 195 ‖ వెల (Price) రూ.6.50


త్రయోదశి

మంగళవారం, సూర్యోదయం: 6-48, సూర్యాస్తమయం: 5-57. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి రాత్రి 10-25 వరకు. నక్షత్రం: జ్యేష్ఠ రాత్రి 9-11 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 3-09 నుంచి సాయంత్రం 4-33 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-02 నుంచి ఉదయం 9-47 వరకు, పునర్ దుర్ముహూర్తం: ఉదయం 11-05 నుంచి ఉదయం 11-57 వరకు. అమృతకాలం: పగలు 12-42 నుంచి పగలు 2-14 వరకు. మాస శివరాత్రి.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




సోమవారం హైదరాబాద్‌లో హయత్‌నగర్ నుంచి కూకట్‌పల్లికి అద్దె బైకుపై తరలిస్తుండగా బాలానగర్ ఫ్లైఓవర్‌పై చెల్లాచెదురుగా పడిన అభయహస్తం దరఖాస్తులు

# రోడ్డెక్కిన ప్రజాపాలన

## ఏజెన్సీ చేతికి గ్యారెంటీల డాటా

ఆరు గ్యారెంటీల అమలుకు వందరోజుల సమయం ఉందంటున్న ప్రభుత్వం.. అమల్లో ఉన్న సంక్షేమ పథకాలను మాత్రం రద్దు చేస్తూ వస్తున్నది. పదేండ్లుగా తెలంగాణను దేశంలోనే సంక్షేమరాష్ట్రంగా నిలిపిన ప్రజోపయోగ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నిలిపివేస్తుండటంపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. గృహలక్ష్మి లబ్ధిదారులు వరంగల్ జిల్లాలో నిరసనకు దిగగా, దళితబంధు అర్హులు కరీంనగర్, నల్లగొండల్లో ఆందోళన చేపట్టారు. గొర్రెల పంపిణీ ఏమైందంటూ నల్లగొండలో ప్రదర్శన జరుగగా.. మిర్చికి మద్దతు ధర కోరుతూ ఓరుగల్లు రైతులు రాస్తారోకో చేశారు. మరోవైపు ఆరు గ్యారెంటీలపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసిన ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణను ప్రైవేటుకు కట్టబెట్టింది!

- బాలానగర్ ఫ్లైఓవర్‌పై ప్రజాపాలన దరఖాస్తులు
- ర్యాపిడో బైక్‌పై వెళ్తుంటే తాడుతెగి రోడ్డుపాలు
- గాలికెగిరిన అప్లికేషన్లను చూసి జనం అవాక్కు
- ప్రజల నిలదీతతో అసలు నిజాలు బయటకు
- ప్రైవేటు ఏజెన్సీకి కంప్యూటరీకరణ బాధ్యతలు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జనవరి 8 (నమస్తే తెలంగాణ)/బాలానగర్: కాంగ్రెస్ సర్కారు అత్యంత ఆర్భాటంగా స్వీకరించిన ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తులు రోడ్డుపై గాల్లో ఎగురుతూ దర్శనమిచ్చాయి. హైదరాబాద్‌లోని హయత్‌నగర్ సర్కిల్‌కు చెందిన అప్లికేషన్లు బాలానగర్ ఫ్లైఓవర్‌పై చిందరవందరగా కనిపించడంతో వాహనదారులు అవాక్కయ్యారు. కూకట్‌పల్లిలోని ప్రైవేట్ ఏజెన్సీతో కంప్యూటరీంచేందుకు వేలాది దరఖాస్తులను ర్యాపిడో స్కూటీపై అట్టపెట్టెలో తరలిస్తుండగా తాడు తెగి రోడ్డుపై పడిపోవడం చూసి ప్రజలు ఆందోళన చెందారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జాగ్రత్తగా కంప్యూటరీకరించాల్సిన దరఖాస్తులను ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పజెప్పిన అధికారి తీరుపై కన్నెర్రజేశారు. రాష్ట్రవ్యాప్తంగా › 3వ పేజీలో



మద్దతు ధర దక్కకపోవడంపై సోమవారం ఎనుమాముల మార్కెట్లో జరిగిన ఆందోళనలో ఓ మిర్చి రైతు ఆవేదన

### ప్రజాపాలనపై సబ్ కమిటీ

అర్హుల ఎంపిక విధివిధానాల ఖరారుకు మంత్రివర్గ ఉపసంఘం

భట్టి నేతృత్వంలో ఏర్పాటు › 10

1. **ఓరుగల్లులో మిర్చి రైతు కన్నెర్ర**
   మద్దతు కన్నా తక్కువ ధరపై ఆగ్రహం.. 2 గంటలపాటు రాస్తారోకో
2. ***‘దళిత బంధు’వుల దండయాత్ర***
   రెండోవిడత సాయం కోసం కరీంనగర్, నల్లగొండలో అర్హుల ఆందోళన
3. **ఇండ్లు కట్టాం.. గృహలక్ష్మి బిల్లులేవి?**
   వరంగల్ జిల్లాలో తహసిల్ కార్యాలయాల వద్ద లబ్ధిదారుల నిరసన
4. ***రెండోవిడత గొర్రెల పంపిణీ ఏమైంది?***
   నల్లగొండ కలెక్టరేట్ వద్ద ప్రొసీడింగ్స్ పొందిన లబ్ధిదారుల ప్రదర్శన
5. **డబుల్ బెడ్రూం ఇండ్లు ఇంకెప్పుడిస్తరు?**
   మహబూబ్‌నగర్ జిల్లాలో ఇండ్ల ఎదుటే ఎంపికైన లబ్ధిదారుల బైఠాయింపు
6. ***ఒరిజినల్ ఐడీకార్డు ఉంటేనే బస్సు ఫ్రీ***
   ఫొటో ఉండాలి.. పాన్‌కార్డు చెల్లదు.. లేకుంటే టికెట్ తప్పదు: ఆర్టీసీ
7. **పథకాలను కొనసాగించాల్సిందే**
   సంగమేశ్వర, బసవేశ్వర పథకాలను ఆపొద్దు.. సంగారెడ్డి జడ్పీ తీర్మానం
8. ***బ్రాహ్మణ పరిషత్ పథకాలకు బ్రేక్!***
   నిధులు లేక ముందుకు సాగని సంక్షేమం.. అయోమయంలో లబ్ధిదారులు
9. **మెగా డీఎస్సీకి చిక్కుముడులెన్నో..!**
   మేలో టెట్?.. ఉత్తీర్ణులైతేనే టీచర్లకు ప్రమోషన్స్.. ఆ తర్వాతే డీఎస్సీ!
10. ***గ్రూప్-1లో మళ్లీ ఇంటర్వ్యూ?***
    తొలగించిన విధానం మళ్లీ తెరపైకి!.. సంకేతాలిచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి

# భట్టిని సీఎం చేస్తారనుకున్న

**ముఖ్యమంత్రి అవుతారనే మా కార్యకర్తలు కష్టపడ్డారు**

**ఆయన పేరు ప్రకటించకపోవడం బాధ కలిగించింది**

**ఒక్కసారిగా కుప్పకూలినట్టైంది: భట్టి సతీమణి నందిని**



- విజన్, కమిట్‌మెంట్, అనుభవం ఉన్న నేత భట్టి
- పదేండ్లు ఎంతో కష్టపడి క్యాడర్‌ను కాపాడుకున్నం
- సీఎల్పీ నేతగా ప్రకటిస్తారని టీవీ ఎదుటే కూర్చున్నాం
- పేరు ప్రకటించలేదని తెలిసి నా రక్తం చల్లబడింది
- మనస్తాపంతో అక్కడ ఉండలేక బయటకు వెళ్లా..!
- ఖమ్మం పారాచ్యూట్ నేతల్ని గెలిపించింది మావాళ్లే
- వారికి మంత్రి పదవులు చాలు.. ఎక్కువ ఆశించొద్దు
- ఎంపీగా పోటీ చేయాలనుకుంటే నన్నెవరూ ఆపలేరు
- ఓ యూట్యూబ్ చానల్‌తో డిప్యూటీ సీఎం సతీమణి

‘భట్టి విక్రమార్కను సీఎం చేస్తారని అనుకున్నాం. పార్టీలోనే మంచి విజన్, కమిట్‌మెంట్, అనుభవం ఉన్న నాయకుడు. విక్రమార్కను సీఎంగా చూడాలనే కార్యకర్తలు రాత్రి పగలు ఎంతో కష్టపడి పని చేశారు. సీఎల్పీ నేతగా భట్టిని ప్రకటిస్తారని ఎంతో ఆశగా కుటుంబ సభ్యులమంతా ఆ రోజు టీవీ ముందే కూర్చున్నాం. భట్టి పేరును ప్రకటించకపోవడంతో నా రక్తం చల్లబడిపోయింది. ఒక్కసారిగా కుప్పకూలిపోయినట్టయింది. ఆ వార్తను జీర్ణించుకోలేక ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయా. మనసు కుదుటపర్చుకొని తిరిగి ఇంటికొచ్చా.

‘వారు.. ఎన్నికలకు ముందు పార్టీలోకి వచ్చారు. ఆ సమయంలో వారు బలమైన నాయకులు కావడం వల్ల పార్టీలోకి తీసుకున్నాం. అయినప్పటికీ మేము పదేండ్లపాటు కాపాడిన క్యాడరే వారిని గెలిపించింది. వారికి మంత్రి పదవులు కూడా ఇచ్చాం. ఇంతకన్నా వాళ్లు ఎక్కువ ఆశించకూడదు. అధిష్ఠానానికి కూడా కొన్ని రూల్స్ ఉంటాయి. వారికి దక్కిన వాటితో సంతోషపడాలి’

**-మల్లు నందిని భట్టి విక్రమార్క**

› 3

## టీటీడీ వెబ్‌సైట్ పేరు మార్పు

కొత్త ఆన్‌లైన్ బుకింగ్ సైట్ **ttdevasthanams.ap.gov.in**

16న ఆర్జిత సేవలు రద్దు › 2

## ఆ 50 ఎకరాలు హెచ్ఎండీఏవే

శంషాబాద్ భూముల కబ్జాదారులకు చుక్కెదురు › 3

పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీం



సోమవారం తెలంగాణభవన్‌లో జరిగిన బీఆర్‌ఎస్ నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో శ్రేణులతో మాట్లాడుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. వేదికపై బీఆర్‌ఎస్ ముఖ్య నేతలు

## కాంగ్రెస్ డ్రామా దర్బార్

ప్రజాదర్బార్‌లో పరిష్కరించిన సమస్యలెన్ని?

గణాంకాలతో శ్వేతపత్రం విడుదల చేయాలి

కేసీఆర్ పథకాల రద్దే కాంగ్రెస్ విధానమా? › 2

ఆటోడ్రైవర్లకు 15వేలు ఇవ్వాలి: ప్రశాంత్‌రెడ్డి

## కాంగ్రెస్‌కు జైకొట్టిన బీజేపీ

నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

ఇబ్రహీంపట్నంలో మూడు చోట్ల ‘నో కాన్ఫిడెన్స్’ › 10

# బిల్కిస్ దోషులు మళ్లీ జైలుకే!

- 11 మంది దోషుల విడుదల చెల్లదు
- రెండు వారాల్లో వారిని జైలుకు పంపాలి
- బిల్కిస్ బానో పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు
- గుజరాత్ ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేసిందని వ్యాఖ్య
- మతి లేకుండా శిక్షాకాలాన్ని తగ్గించిందని సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం › 9

*బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు గుజరాత్ ప్రభుత్వానికి చెంపపెట్టు వంటి తీర్పును వెలువరించింది. ఈ కేసులో యావజ్జీవ శిక్ష పడిన 11మంది దోషులు ముందస్తుగా విడుదల చేయడాన్ని రద్దు చేసింది. హత్యలు, లైంగికదాడికి పాల్పడిన దోషులకు యావజ్జీవ శిక్ష నుంచి ఉపశమనం కలిగించడాన్ని సుప్రీం తీవ్రంగా తప్పుబట్టింది. దోషులను రెండువారాల్లో తిరిగి జైలుకు పంపాలని ఆదేశించింది.*





సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కోకాకోలా పబ్లిక్ అఫైర్స్ చీఫ్ హిమాన్షు ప్రియదర్శి

# బిల్ట్ పునరుద్ధరణ!

**ఫ్యాక్టరీ తెరిచేందుకు అవకాశాలు పరిశీలించండి**

**అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం**

**ఫిన్‌క్వెస్ట్, ఐటీసీ పేపర్‌బోర్డు ప్రతినిధులతో భేటీ**

**బిల్ట్ పరిశ్రమ ఆస్తుల కొనుగోలుకు ఐటీసీ ఆసక్తి**

**కొత్త ప్లాంట్ల ఏర్పాటుపై కోకాకోలా ఆసక్తి**

**ముఖ్యమంత్రితో ప్రతినిధుల బృందం సమావేశం**

హైదరాబాద్, జనవరి 8 (నమస్తే తెలంగాణ): ములుగు జిల్లా కమలాపురంలోని బల్లార్‌పూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (బిల్ట్) మిల్లును పునరుద్ధరించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఆయన సోమవారం ఉన్నతాధికారులు, ఫిన్‌క్వెస్ట్ ఫైనాన్షియల్ సొల్యూషన్స్ ప్రై.లి. కంపెనీ ఎండీ హార్దిక్ పటేల్, ఐటీసీ › 10వ పేజీలో


